# విశాలాంధ్ర

ప్రకాశం

బాపట్ల

గురువారం 05 డిసెంబర్ 2024 8 పేజీలు


# 7న సీఎం చంద్రబాబు రాక

## కలెక్టర్ వెంకట మురళి

**విశాలాంధ్ర - బాపట్ల :** మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్‌లో హాజరయ్యేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 7వ తేదీన బాపట్ల జిల్లాకు రానున్నారని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. స్థానిక కలెక్టరేట్‌లోని న్యూవీసీ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి బాపట్ల జిల్లాలో ప్రారంభిస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మొట్టమొదటిసారిగా బాపట్లలో నిర్వహించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారన్నారు. విద్యార్థుల సమగ్ర ప్రగతి పత్రాలపై విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యా యులు చర్చిస్తారన్నారు. తద్వారా విద్యార్థుల హాజరు, విద్యా సంవత్సరంలో వారి పురోగతి, విద్యార్థుల ప్రవర్తన, నైతికత, నైపుణ్యాలు, క్రమ శిక్షణ, ఇంట్లో పాఠశాలలో వ్యవహరించే తీరుపై తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఒకరికొకరు చర్చించుకునే గొప్ప అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. తద్వారా విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చే అంశాలపై అవగాహన కల్పిస్తామన్నారు. బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఆరు నుంచి పదో తరగతి వరకు విద్యనభ్యసించే విద్యార్థులు 919 మంది ఉన్నారన్నారు. కేవలం విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఎంపిక చేసిన పూర్వ విద్యార్థులు మాత్రమే ఈ కార్యక్రమానికి హాజరవుతారని స్పష్టం చేశారు. రాష్ట్ర సీఎం నారా చంద్రబాబునాయుడు విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడతారని కలెక్టర్ తెలిపారు. అర్ధాంతరంగా నిలిచిన పాఠశాల భవన నిర్మాణాలను మొదట సీఎం పరిశీలిస్తారన్నారు. పాఠశాల ప్రాంగణంలోని తరగతి గదుల మధ్య మధ్యాహ్నం భోజనాన్ని విద్యార్థులతో కలిసి ముఖ్యమంత్రి భోజనం చేస్తారన్నారు. తల్లుల రంగవల్లులు, విద్యార్థుల తండ్రులకు నిర్వహించే టగ్గాఫ్ వార్ పోటీలలో పాల్గొంటారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశంలో హాజరయ్యే ప్రతి కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం అవుతాయన్నారు. మీడియా ప్రతినిధులు పూర్తిగా సహకరించాలని ఆయన కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనలో అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని జిల్లా ఎస్పీ తుషార్ దూడి తెలిపారు. సమావేశానికి హాజరయ్యే వారికి మాత్రమే ఆహ్వాన పత్రాలు అందజేస్తామన్నారు. ప్రభుత్వం నుండి ఆహ్వాన పత్రాలు, పాసులు ఉన్నవారిని మాత్రమే సభా ప్రాంగణంలోకి అనుమతిస్తామన్నారు. మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్ కొరకు జిల్లాకు వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను జయప్రదం చేయాలని జిల్లా సమాచార, పౌర సంబంధాలశాఖ సహాయ సంచాలకులు కె.సుభాషిణి కోరారు. ఈ సమావేశంలో బాపట్ల డిఎస్పి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# తెగిన చదలవాడ చెరువుకట్ట

- జాతీయ రహదారిపైకి చేరిన వర్షపునీరు
- రాకపోకలకు అంతరాయం

**విశాలాంధ్ర-నాగులుప్పలపాడు :** మండలంలోని చదలవాడ వద్ద ఊరచెరువు కట్ట మరోసారి తెగింది. దీంతో జాతీయ రహదారిపైకి నీరు చేరడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వాహనదారులు ప్రత్యామ్నా యంగా చదలవాడ గ్రామంలో నుంచి తిగిరి వెళుతున్నారు. గ్రామంలోని ఊరచెరువు మధ్యలో నుంచి 216 జాతీయ రహదారి వెళుతోంది. అప్పట్లోనే ఆ పంచాయతీ పాలకవర్గం అభ్యంతరం వ్యక్తం చేసింది. చెరువు మధ్యలో రహదారిని ఏర్పాటు చేస్తే నీరు రోడ్డుపైకి వస్తుందని ఆందోళన వ్యక్తం చేసింది. నాటి పాలకవర్గం దీనిపై న్యాయస్థానాన్ని సైతం ఆశ్రయించింది. అయితే అప్పట్లో రాజకీయ, అధికారిక ఒత్తిళ్ల నేపథ్యంలో చెరువు మధ్యలో నుంచే రోడ్డును పూర్తి చేశారు. వర్షం నీరు అధికంగా వస్తే నీరు బయటకు వెళ్లే మార్గం కూడా జాతీయ రహదారి ఇంజనీరింగ్ అధికారులు చూపలేదు. దీంతో వర్షం పడిన ప్రతి పర్యాయం రహదారిపైకి నీరు చేరుతోంది. ఆ సమయంలో రాకపోకలు నిలిచిపోతున్నాయి. ప్రత్యామ్నాయంగా గ్రామంలోని నుంచి పాతదారిలోనే వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి.

# అభివృద్ధికి బాపట్ల దూరం

## మాజీ మంత్రి గాదె వెంకటరెడ్డి

**విశాలాంధ్ర - బాపట్ల టౌన్ :** బాపట్ల నియోజకవర్గంలో అభివృద్ధి జరిగి 14 ఏళ్లు అవుతుందని మాజీ మంత్రి గాదె వెంకటరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని పటేల్‌నగర్‌లోని ఆయన కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గాదె మాట్లాడుతూ రాజకీయాలలో ప్రవేశించిన నాటి నుంచి గ్రామాలు పట్టణాల అభివృద్ధిపైనే ప్రధానంగా దృష్టి పెట్టానని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా ఐదుసార్లు గెలిచానని మంత్రిగా రెండుసార్లు పదవి స్వీకరించానని తాను పనిచేసిన సమయంలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి తప్ప నేటి వరకు గ్రామీణ ప్రాంతాల్లో బాపట్ల పట్టణంలో జరిగిన అభివృద్ధి చాలా తక్కువగా ఉందన్నారు. పర్చూరు ఎమ్మెల్యేగా పనిచేసిన సమయంలో పేదలకు ఐదు సెంట్లు ఇళ్ల స్థలాలు, ప్రైమరీ హెల్త్ సెంటర్లు, గ్రామాలకు రోడ్ల విస్తరణ పనులు స్వార్థం లేకుండా చేశానన్నారు. 2004 సంవత్సరంలో బాపట్ల ఎమ్మెల్యేగా నియోజకవర్గ ప్రజలు అవకాశం కల్పించారన్నారు. బాపట్ల మండలం, కర్లపాలెం మండలం ప్రాంతంలో 2200 మంది రైతులకి ఉచితంగా కరెంటు కనెక్షన్స్ ఇప్పించానన్నారు. తాను మంత్రిగా పనిచేసిన సమయంలో నియోజకవర్గంలో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్‌కి నిధులు తెచ్చి ప్రారంభించామన్నారు. మరుప్రోలువారిపాలెం, పాండురంగాపురం, యాజలి బండ్లమ్మ లిఫ్ట్ ఇరిగేషన్ తాను పనిచేసిన సమయంలోనే పూర్తి చేశానన్నారు. చందోలు, వెదుళ్ళపల్లి, అప్పికట్ల, గ్రామాలలో ప్రైమరీ హెల్త్ సెంటర్స్‌ను ఏర్పాటు చేశానన్నారు. ఖాజీపాలెం, కంకటపాలెం, గణపవరం గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి ఒక్కో గ్రామానికి ప్రత్యేక నిధులు తీసుకువచ్చి రూ.250 కోట్లతో అభివృద్ధి చేశానన్నారు. పట్టణంలో రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని కేంద్రంతో మాట్లాడి ప్రత్యేక నిధులు తీసుకువచ్చి సిమెంట్ రోడ్లు వేయించానన్నారు. ప్రస్తుతం బాపట్ల రూరల్ గ్రామాలు మంచినీటి వసతి లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొత్తగా ఎమ్మెల్యేగా గెలిచిన వేగేశన నరేంద్ర వర్మ గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు. అసైన్ ల్యాండ్లు కౌలుకి తీసుకొని 40 నుంచి 50 అడుగుల వరకు ఇసుక అక్రమ తవ్వకాలు చేస్తున్నారన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ప్రతిపక్ష పార్టీ నాయకులు అందరు వైసిపి ప్రభుత్వంపై ప్రతిరోజు మాట్లాడిన సందర్భాలు ఉన్నాయన్నారు. ఇసుక అక్రమ తవ్వకాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ తుషార్‌దూడిని కోరినట్లు తెలిపారు. కుటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అక్రమ తవ్వకాలపై నియంత్రణ చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో గోవతోటి విజయ్ పాల్గొన్నారు.

# విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కోవాలి

## రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి అనిత

**విశాలాంధ్ర-ఒంగోలు :** విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనేలా ప్రభుత్వ యంత్రాంగం ఎల్లవేళలా సర్వసన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మాత్యులు వి.అనిత అన్నారు. బుధవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రకాశం భవనం నుంచి కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియాతో పాటు జాయింట్ కలెక్టర్. ఆర్.గోపాలకృష్ణ, డి.ఆర్.ఓ..బి.చిన ఓబులేసు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విపత్తుల సమయంలో ప్రాణ నష్టం జరగకుండా చూడటం అత్యంత ప్రాధాన్యమని స్పష్టం చేశారు. ఇందుకోసం డ్రోన్లు వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా సమర్థంగా వినియోగించుకోవాల్సి ఉంటుందన్నారు. స్థానిక నీటి వనరులపై శిథిలావస్థలో ఉన్న చప్టాలను గుర్తించి వాటి పునర్నిర్మాణానికి అవసరమైన అంచనాలను ప్రభుత్వానికి పంపించాలని ఆమె చెప్పారు. అదేవిధంగా శిథిలావస్థలో ఉన్న ఇళ్లను కూడా గుర్తించి సమగ్ర డేటాను స్థానికంగా అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. వరదలు, ముంపు సమయంలో తరలించే ప్రజల కోసం పునరావాస కేంద్రాలతో పాటు వారి పశువులను కూడా పెట్టడానికి అవసరమైన షెడ్లు అవసరమని పలువురు కలెక్టర్లు సూచించగా, ఈ దిశగా ప్రతిపాదనలు పంపించాలని మంత్రి చెప్పారు. విపత్తులను ఎదుర్కోవటానికి అవసరమైన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్.ఓ.పి) ముసాయిదాను అన్ని జిల్లాలకు పంపుతామని, వాటిని పరిశీలించి అవసరమైన సూచనలు, సలహాలు ఇవ్వాలని ఆమె చెప్పారు. విపత్తుల సమయంలో ఉపయోగపడేలా గతంలో ఎంపిక చేసిన స్థానికులకు అవసరమైతే మరోసారి శిక్షణ ఇచ్చే విషయం కూడా పరిశీలిస్తామన్నారు. గత అనుభవాలను, డేటాను, స్థానిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని ఎలాంటి పరిస్థితి తలెత్తినా సమర్థవంతంగా ఎదుర్కొనేలా సిద్ధంగా ఉండా లన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, డి.పి.ఓ. వెంకట నాయుడు, సిపిఓ వెంకటేశ్వర్లు, జిల్లా పశుసంవర్ధక అధికారి బేబీ రాణి పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు బానిస కావద్దు

విశాలాంధ్ర-దొనకొండ: విద్యార్థులు గుట్కా ఖైనీ, పొగాకు, గంజాయి, మద్యం వంటి మత్తు పదార్థాలకు బానిస కావద్దంటూ ఎస్ఐ కె.విజయ్‌కుమార్ తెలిపారు. స్థానిక జడ్‌పీ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ఆయన బుధవారం కాసేపు ముచ్చటించారు. విద్యార్థి దశ నుండే మత్తు పదార్థాలకు దూరంగా ఉంటేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, బాగా చదివిన వారికి ఉన్నత ఉద్యోగాలు సాధించి జీవనోపాధి మెరుగ్గా ఉంటుందన్నారు. మత్తులో నేరాలకు పాల్పడటం, అలవాటైన మత్తు కోసం దొంగతనాలు చేయటం, అధిక వేగంతో వాహనాలు నడిపి ప్రమాదాల భారిన పడి అవయవాలు, ప్రాణాలు కోల్పోవటం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఆన్‌లైన్ మోసాలు జరుగుతున్న నేపథ్యంలో మొబైల్స్‌లో తెలియని వారి నుండి వచ్చిన లింక్‌లు ఓపెన్ చేయటం, ఓటీపీలు చెప్పటం చేయకూడదని, ఆధార్, బ్యాంక్ ఖాతా వంటి వ్యక్తి గత సమాచారంపై జాగ్రత్త వహించాలన్నారు. చిన్న వయస్సులో బాలికలు వివాహాలు చేసుకుని తమ జీవితాలను కష్టాలపాలు చేసుకోకుండా 18 ఏళ్ళు నిండిన తర్వాతే వివాహం చేసుకోవాలంటూ పలు అంశాలపై విద్యార్థులకు ఎస్ఐ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రామాంజనేయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యోగి నారేయణ మఠంను దర్శించుకున్న ఆకుపాటి

విశాలాంధ్ర-పామూరు : కర్ణాటక రాష్ట్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కైవారం శ్రీ యోగి నారేయణ స్వామి మఠం ను ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ దంపతులు బుధవారం దర్శించు కున్నారు. మఠంలో ప్రత్యేక పూజలు వెంకటేష్ దంపతులు నిర్వహించారు. వెంకటేష్ దంపతులును ఆశీర్వదించి తీర్థప్రసాదాలు, స్వామివారి జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆలయ కార్య నిర్వహణ అధికారి అందజేశారు.

## సైబర్ నేరాలపై అవగాహన

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని తాటిచెర్ల మోటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైబర్ నేరాలపై బుధవారం స్థానిక ఎస్సై వెంకటేశ్వర నాయక్ విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఇక విద్యార్థినీలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అనే అంశాలపై అవగాహన కల్పిస్తూ సోషల్ మీడియాలో పరిచయం అయ్యే అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా వ్యవహరించాలని వారికి సూచనలు,సలహాలు ఇచ్చారు. మీ తల్లిదండ్రులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలన్నారు.

## 'పొలం పిలుస్తోంది'

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలో సర్విరెడ్డిపల్లి మరియు ద్వారకచర్ల గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి కె.రాజశ్రీ ఆధ్వర్యంలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయాధికారి మాట్లాడుతూ ప్రస్తుతం గత 4 రోజులు నుండి ఎడతెరప లేకుండా వర్షాలు కురుస్తున్నాయి కావున వరి, శనగ, పొగాకు, మొక్కజొన్న, మినుము, నువ్వులు మొదలైన పంటలలో నీరు నిల్వకుండా చూసుకోవలెనన్నారు. కందిలో మారుక మచ్చల పురుగు ఎక్కువగా ఉందన్నారు. దీని నివారణకు ఎకరాకు 100 గ్రా ఇమామెక్టిన్ బెంజోయేట్ లేదా 40 మి.లీ ఫ్లుబెండమైడ్ పిచికారి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు శివ రాములు, హనుమంత రెడ్డి పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులు పటిష్టంగా నిర్వహించాలి

### రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్

విశాలాంధ్ర-ఒంగోలు : ఈ నెల 6వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న రెవెన్యూ సదస్సులు పటిష్టంగా నిర్వహించేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్, అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఈ నెల 6వ తేదీ నుండి వచ్చే నెల 8వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న రెవెన్యూ సదస్సుల ఏర్పాట్లుపై తగు సూచనలు ఆదేశాలు జారిచేశారు. రెవెన్యూ సదస్సుల్లో రెవెన్యూ సమస్యలకు పరిష్కారం చూపేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీలో రెవెన్యూ సదస్సు జరిగేలా జిల్లా కలెక్టర్లు చర్యలు చేపట్టాలన్నారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రజా ప్రతినిధులను కూడా భాగస్వాములను చేయాలని సూచించారు. ఒంగోలు కలెక్టరేట్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, జిల్లాలోని 826 రెవెన్యూ గ్రామాల్లో 298 రెవెన్యూ గ్రామాల్లో రీ సర్వే పూర్తికావడం జరిగిందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రికి వివరించారు. భూ సమస్యలపై మొత్తం 8,889 అర్జీలు రావడం జరిగిందని, అందులో 6,283 అర్జీలు సర్వే సంబంధిత అంశాలపై రావడం జరిగిందని తెలిపారు. కనిగిరి డివిజన్ పరిధిలోని 4 మండలాల్లో ఎక్కువ అర్జీలు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు.

జిల్లాలోని అన్నీ గ్రామ పంచాయతీల్లో రెవెన్యూ సదస్సులు పటిష్టంగా నిర్వహించేలా అవసరమైన చర్యలు తీసుకోవడంతో పాటు రెవెన్యూ సమస్యలు ఎక్కువగా వున్న గ్రామాల్లో రెండు రోజులు రెవెన్యూ సదస్సులు నిర్వహించేలా ప్రణాళికలు రూపొందించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, కలెక్టరేట్ ల్యాండ్ సెక్షన్ అధికారులు పాల్గొన్నారు.

## మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలి

విశాలాంధ్ర-రాచర్ల : మండల కేంద్రమైన రాచర్ల బస్టాండ్ సెంటర్లో మరుగుదొడ్లు నిర్మించాలని రీడ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ కత్తి అన్నోజిరావు మండల ఎంపీడీవోకు వినతి పత్రం బుధవారం అందజేయడం జరిగినది. రాచర్ల మండల పరిధిలోని 14 పంచాయతీలు 33 గ్రామాలు ప్రజలు వివిధ పనులపై మండలానికి వచ్చేవారు మరుగుదొడ్ల వసతులు లేక అత్యవసర సమయంలో అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వారన్నారు విద్యార్థులు వృద్ధులు బాధ వర్ణనాతీతమన్నారు. ఈ విషయం గతంలో కూడా మండల ఎంపీడీవోకు వినతి పత్రం ఇచ్చిన ఉపయోగం లేకుండా పోయిందన్నారు. స్వచ్ఛభారత్ కింద నిధులు మంజూరు చేసి నిర్మించే విధంగా పై అధికారులకు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు ఏలియా ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పంట నష్టం రాకూడదు

విశాలాంధ్ర-వెలిగండ్ల : పంట నష్టం కలగకుండా రైతులు చర్యలు చేపట్టాలని నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి కోరారు. బుధవారం మండలం లోని హుస్సేన్ పురం, మొగుల్లూరు, గోకులం, మనం రాజు పల్లి గ్రామాల్లో మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించారు. పెంగల్ తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన పచ్చి శనగ, వరి, మినుము, అలసంద, బొబ్బర్లు ఒంటి పంటలు వేసిన రైతుల పొలాలును వ్యవసాయ సంచాలకులు ఈ వి రమణ పరిశీలించి రైతులకు పంట నష్టం కలవకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పంట పొలాలలో నీటిని ఎప్పటికప్పుడు బయటకు పంపించాలని తద్వారా పంట కుల్లకుండా ఉంటుందని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి రంగ కృష్ణ 700 వరకు శనగ పంట సాగు చేశారన్నారు. రైతులు, చోడవరం మాజీ సర్పంచ్ సానా జయపాల్ రెడ్డి, మరపగుంట్ల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.

## కడియాల లలిత్ సాగర్ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-దర్శి : దర్శి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ డాక్టర్ గొట్టిపాటి.లక్ష్మి భర్త, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు డాక్టర్ కడియాల.లలిత్ సాగర్ పుట్టినరోజు వేడుకలు బుధవారం రాష్ట్ర టిడిపి దివ్యాంగుల సంఘం ఆర్గనైజింగ్ సెక్రెటరీ సందు.వెంకట్రావు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి,తన అభిమాన నాయకునికి శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కడియాల రమేష్,దర్శి నియోజకవర్గ దివ్యాంగుల సంఘం నాయకులు పూసల.ఓబియ్య, సింగం శెట్టి. రామకృష్ణ పాల్గొన్నారు.

## మెగా ఫుడ్ పార్కుల పథకంపై పార్లమెంటులో మాగుంట ప్రశ్న

విశాలాంధ్ర -ఒంగోలు : దేశంలో ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిపాదించిన మెగా ఫుడ్ పార్కులు, నిర్మాణం, వినియోగం, కేటాయించిన, వాడిన నిధులు, జరిగిన ఉత్పత్తులు మరియు పార్కుల పెంపుదల గురించి ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ప్రశ్నించారు. దీనికి కేంద్ర ఆహార పదార్థాల తయారీ పరిశ్రమల శాఖ సహాయక మంత్రి, రవ్ నీత్ సింగ్ సమాధానమిస్తూ ఆధునిక ఆహార ప్రాసెసింగ్‌ను ప్రోత్సహించుట, వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్‌కు అనుసంధానించుట, ఆహార వృధాను తగ్గించుట గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి అవకాశాల కల్పించడం మెగా ఫుడ్ పార్కుల పథకం ఉద్దేశ్యాలని, వీటి ఏర్పాటుకు రాష్ట్రాలకు, ప్రైవేటు రంగ సంస్థలకు ఆర్థిక సహాయం కేంద్రం అందిస్తుందని తెలిపారు.

ఈ సాహాయంతో శీతల గిడ్డంగులు, ప్రాసెస్ యూనిట్లు, గిడ్డంగులు, రవాణా సౌకర్యాలు, నాణ్యత సౌకర్యాలు, పాకింగ్ సౌకర్యాలు మొదలుగునవి ఏర్పాటు చేస్తారని తెలిపారు. దేశంలో మొత్తంలో 41 మెగా ఫుడ్ పార్కుల ఏర్పాటుకు కేంద్రం ఆమోదించిందని, 2021 ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి ఈ పథకం నిలిపివేయబడిందని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 3 మెగా ఫుడ్ పార్కులను ఆమోదించగా, అందులో రూ.49.92 కోట్లతో చిత్తూరు జిల్లాలో నిర్మించిన పార్కు 78 లక్షల టన్నుల సామర్థ్యంతో రూ.44.53 కోట్లతో వెస్ట్ గోదావరి జిల్లాలో నిర్మించిన పార్కు 21 లక్షల టన్నుల సామర్థ్యంతో పనిచేయుచున్నాయని కృష్ణ జిల్లాలో రూ.37.69 కోట్లతో నిర్మించబడు చున్నదని కేంద్ర మంత్రి తెలియజేశారు.

# ట్రాఫిక్ నియమాలపై యువకులకు అవగాహన

## ఎస్పీ దామోదర్

**విశాలాంధ్ర-ఒంగోలు :** రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ఒంగోలు నగరంలోని మైనర్ డ్రైవింగ్, ఓవర్ స్పీడ్, ర్యాష్/రాంగ్ సైడ్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్, డ్రైవింగ్ లైసెన్స్/సరైన నెంబర్ ప్లేట్స్ డాక్యుమెంట్స్ లేని, మాడిఫైడ్ సైలెన్సర్లు ఉన్న బైక్‌లపై ప్రయాణిస్తూ పట్టుబడ్డ యువకులకు బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ దామోదర్ కౌన్సిలింగ్ నిర్వహించి, ట్రాఫిక్ రూల్స్, రోడ్ సేఫ్టీ నియమాలపై అవగాహన కల్పించారు. జిల్లాలో తరచూ ఎక్కడో ఓ చోట రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుని వాహనదారులు గాయాల బారిన, మరికొందరు మృత్యువాత పడుతున్నారని, వారిలో యువకులు, మైనర్లే ఉన్నారని తెలియజేసారు. ట్రాఫిక్ నియమాలపై సరైన అవగాహన లేకుండా డ్రైవింగ్ చేయడం కలిగే అనర్థాల, మైనర్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవ్, ఓవర్ స్పీడింగ్, లైసెన్స్, ఇన్సూరెన్స్ ఇతర కాగితాలు లేకుండా వాహనాలు నడిపేతే కలిగే ఇబ్బందులు, ప్రమాదాలు జరిగి ఆ ప్రమాదాల్లో గాయపడి, మృతి చెందిన వారి కుటుంబాలు ప్రస్తుతం ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొంటున్నాయో యువకులకు క్లుప్తంగా వివరించారు. సురక్షిత ప్రయాణం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సంకేతాలు, వాహనం ఎలా నడపాలి, స్పీడ్ లిమిట్, హెల్మెట్ వాడకం, డ్రైవింగ్‌కు సంబంధించిన అన్ని అంశాలను అర్థమయ్యేలా అవగాహన కల్పించారు. డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ లేకుండా నిర్లక్ష్యంగా వాహనాలు నడపరాదని, బైక్‌లకు అధిక శబ్దం వచ్చే మాడిఫైడ్ సైలెన్సర్లతో ప్రజలకు, తోటి వాహనదారులకు అసౌకర్యం కలిగిస్తూ ధ్వని కాలుష్యానికి కారణమవయ్యేలా ప్రయాణిస్తే ఉపేక్షించమన్నారు. బాధ్యతా రాహిత్యంతో వాహనాలు నడుపుతూ ప్రాణాల మీదుకు తెచ్చుకోవద్దని సూచించారు. నియమ నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని, అవసరమైతే కేసులు సైతం నమోదు చేస్తామని హెచ్చరించారు. విద్యార్థులు, యువత మందు, మాదకద్రవ్యాలు వారి దరి చేరనీయరాదని, చెడు అలవాట్లకు దూరంగా ఉండి సన్మార్గంలో నడవాలని, ఆరోగ్యవంతమైన జీవనాన్ని అలవాటు చేసుకోని చక్కగా చదువుకోవాలని, వారికి నచ్చిన రంగంలో రాణిస్తూ బంగారు జీవితాన్ని నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండురంగారావు, ఆర్ ఎస్సైలు అస్లామ్, మాల్యాద్రి పాల్గొన్నారు.

# సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

**విశాలాంధ్ర-పీసీపల్లి :** కంది మినుము పంటలలో తెగుళ్లు చీడపీడల నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి కే ప్రకాష్ రావు అన్నారు. బుధవారం మండలంలోని పెద ఇర్లపాడు వెంగలాయపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కె. ప్రకాష్‌రావు మాట్లాడుతూ కంది మినుము పంటలలో వాతావరణ మార్పుల వల్ల చీడపీడలు ఎక్కువగా ఆశిస్తాయని తద్వారా పంట నష్టం చాలా ఎక్కువగా ఉంటుందని రైతు లందరూ కందిలో మచ్చల పురుగు పచ్చ పురుగులు కనిపించినట్లయితే వీటిని వెంటనే నివారించకపోతే ప్రభావం ఎక్కువ చూపుతోందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ పుల్లయ్య గ్రామ సహాయకులు శ్రీనివాస్ రెడ్డి రామిరెడ్డి ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# అసంబద్ధ నిర్ణయాలు రద్దు చేయాలి

**విశాలాంధ్ర -చీమకుర్తి :** గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి విద్యాశాఖ అధికారులో ఏటువంటి మార్పు లేదని వారు తీసుకునే నిర్ణయాలు అసంబద్ధంగా ఉన్నాయని, పాఠశాల పనివేళల్లో పెంపు, మండలంలో 10శాతం మించి ఉపాధ్యాయులు సెలవు పెట్టకూడదని, టెన్త్ క్లాస్ విద్యార్థులకు వంద రోజులు యాక్షన్ ప్లాన్, విద్యార్థులకు అపార్ నిర్ణయం, తదితర అంశాలు ఉపాధ్యాయులు చాలా బాధిస్తున్నాయని, మండలంలో 10 శాతానికి మంచి ఉపాధ్యాయులు సెలవు పెట్టకూడదనే అంశంపై ఎంఈఓలు అత్యవసర సమయంలో కూడా ఉపాధ్యాయులు ఇబ్బందులకు గురి అవుతున్నారని, ఇప్పటికే విద్యార్థులు అపార్ విషయంలో ఉపాధ్యాయులు చాలా ఇబ్బందులు గురి అవుతున్నారని, ఈ విషయాల పట్ల ఉపాధ్యాయులు చాలా ఆందోళన గురి అవుతున్నారని ఈ అసంబంధ నిర్ణయాల పట్ల వ్యతిరేకిస్తూ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 4వ తారీఖు నుండి 16వ తారీకు వరకు నిరసన చేపడుతుందని బుధవారం మండల విద్యా వనరుల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఈ విషయాలను తెలుపుతూ నిరసన పత్రం ఇవ్వటం జరిగిందని మండల యుటిఎఫ్ అధ్యక్షుడు షేక్ అక్బర్, కార్యదర్శి చలువాది శ్రీను తెలియజేశారు.

# భూ వివాదాల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

**విశాలాంధ్ర-పీసీపల్లి :** భూ వివాదాల సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు దోహదపడతాయని తహసీల్దార్ సీహెచ్ ఉష అన్నారు. గ్రామస్థాయిలో భూ వివాదాల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహించటం జరుగుతుందని ఇందుకు గాను మండలంలో రెవెన్యూ సదస్సుల షెడ్యూల్‌ను బుధవారం తహసీల్దార్ ఉష విడుదల చేశారు. మండల వ్యాప్తంగా డిసెంబర్ 6 నుంచి జనవరి 8 వరకు సదస్సులు నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ఈ సదస్సులో భాగంగా 6వ తేదీ చినవరిమడుగు గ్రామపంచాయతీ కార్యాలయంలో 7న చింతగుంపల్లి వెలుతుర్ల వారి పల్లి మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ చింతగుంపల్లి ఆవరణంలో 10న గుంటుపల్లి తురకపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుంటుపల్లిలో 11న పెద అలవలపాడు మండల పరిషత్ ప్రైమరీ పాఠశాలలో 12న గుదేవారి పాలెం రామాపురం మండల ప్రైమరీ పాఠశాల గుదేవారిపాలెం గ్రామంలో 13న తలకొండపాడు మండల పరిషత్ ప్రైమరీ పాఠశాలలో 16న శంకరాపురం మండల పరిషత్ ప్రైమరీ పాఠశాలలో 17న లక్ష్మక్క పల్లి మండల పరిషత్ ప్రైమరీ పాఠశాలలో 18న రామ గోవిందాపురం మండల పరిషత్ ప్రైమరీ పాఠశాల మారెళ్ల గ్రామంలో 19న విఠలాపురం రామాలయం ఆలయంలో 20న మురుగమ్మి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో 21 న నేరేడుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో 23న వేప గుంపల్లి మండల పరిషత్ ప్రైమరీ పాఠశాల ఆవరణంలో 24న ముద్దపాడు మండల పరిషత్ ప్రైమరీ పాఠశాల ఆవరణంలో 26 న బట్టుపల్లి మండల పరిషత్ ప్రైమరీ పాఠశాల ఆవరణంలో 27న పోతవరం మండల పరిషత్ ప్రైమరీ పాఠశాల ఆవరణంలో 28న చౌట గోగులపల్లి మండల పరిషత్ ప్రైమరీ పాఠశాల ఆవరణంలో 30న పెద ఇర్లపాడు అడవిలో పల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల పెద్ద ఇర్లపాడు 31న గుంటూరు లింగన్నపాలెం మండల పరిషత్ ప్రైమరీ పాఠశాల ఆవరణంలో జరుగుతుందని తెలిపారు.

# కంది సాగుపై అప్రమత్తంగా ఉండాలి

**విశాలాంధ్ర-ముండ్లమూరు :** కందిపైరులో మారుకా మచ్చలు పురుగు ఆశించినదని వాటి పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫరూక్ అన్నారు. మండలంలోని వేముల, వేముల బండ గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం ఆ గ్రామ సర్పంచి గజ్జెల ఆదెమ్మ అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ కంది పంట మొగ్గపూత దశలో ఉన్నదని, పూత మొగ్గకు ఈగ ఆశించినదని, కాయకు మారుకా పురుగు ఆశించినదని తెలిపారు. వాటి నివారణకు క్లోరి ఫైరిపాస్ 2 ఎం ఎల్ లీటరు నీటికి మరియు వేప నూనె 5 ఎం ఎల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని, లేదా నోవాల్యూరాన్0.75 ఎంఎల్ లేదా క్లోరిఫైరిపాస్ 2 ఎం ఎల్ లీడర్ నీటికి పిచికారి చేయాలని తెలిపారు. పంటలపై తెగుళ్ళు ఆశించినప్పుడు వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు పాటించి మందులు వాడాలని తెలిపారు. గ్రామ వ్యవసాయ సహాయకులు ఎం తిప్పేస్వామి, అబ్దుల్ రజాక్, బాల వెంకటయ్య, రైతులు పాల్గొన్నారు.

# ఫసల్ బీమా పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి

**విశాలాంధ్ర-పుల్లలచెరువు :** ప్రస్తుతం రైతులందరు తమ రబీ పంటలకు ఫసల్ భీమా యోజన క్రింద తమ పేర్లను పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని, దీనికి డిసెంబర్ 15వ తేదీతో గడువు ముగుస్తుందని ఆమె తెలిపారు. మండలంలోని నాయుడుపాలెం, పిడికిటి వానిపల్లి పొలంపిలుస్తోంది కార్యక్రమం బుధవారం జరిగింది.

# మాజీ సర్పంచ్ కుటుంబానికి ఎమ్మెల్యే చంద్రశేఖర్ పరామర్శ

**విశాలాంధ్ర-యర్రగొండపాలెం :** యర్రగొండపాలెం మండలం సర్వాయిపాలెంలో ఇటీవల మరణించిన మాజీ సర్పంచ్ గాయం వెంకటేశ్వర రెడ్డి కుటుంబాన్ని, యర్రగొండపాలెం పట్టణం లో అంబేద్కర్ నగర్లో ఇటీవల మరణించిన తూమాటి వెంకటేశ్వర్లు అమ్మ తూమాటి చెన్నమ్మ కుటుంబాన్ని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ పరామర్శించారు.

# 'రైజ్'లో కెరీర్ గైడెన్స్‌పై అవగాహన సదస్సు

**విశాలాంధ్ర-ఒంగోలు :** స్థానిక రైజ్ కృష్ణ సాయి గ్రూప్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఫ్యూచర్ టెక్నాలజీస్, కెరీర్ ఆపర్చునిటీస్ పై సెమినార్ నిర్వహించినట్లు కళాశాల ట్రెజరర్ సిద్ధ భరత్ తెలిపారు. ఈ సెమినార్ కు ప్రధాన వక్తగా చెన్నైకి చెందిన కెరీర్ కన్సల్టెంట్, కెరీర్ గైడెన్స్ అనలిస్ట్ జయ ప్రకాష్ గాంధీ మాట్లాడుతూ నేటి విద్యా విధానం, దాని ప్రాధాన్యత, మెరుగైన విద్యకు ఏటువంటి మేలుకువలు పాటించాలి, ఇంజనీరింగ్ నాలుగు సంవత్సరాలు పూర్తయ్యే సమయానికి ఎలా ఎదగాలి అని అంశాలపై విద్యార్థులకు వివరించారు. అంతేకాకుండా ఏజెన్టిక్ ఏ ఐ, ఆర్గనైజ్డ్ ఏఐ, ఎనర్జీ ఎఫిషియన్సీ కంప్యూటరింగ్, సెమీ కండక్టర్ టెక్నాలజీ, ఫ్రౌడ్ కంప్యూటర్, ఇండస్ట్రియల్ క్లౌడ్ ప్లాట్‌ఫార్మ్స్ మరియు ఫైనాన్షియల్ బ్యాంకింగ్ లాంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఉపాధి అవకాశాలను ఉద్దేశించి రానున్న మూడు సంవత్సరాలలో 12 లక్షల పైగా ఉద్యోగాలు సెమీ కండక్టర్ రంగంలో ఉన్నట్లుగా, ఆ దిశగా విద్యార్థులు అడుగులు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల గౌరవ చైర్మన్ ఇస్కాల చిన్న రంగమన్నార్, ట్రెజరర్ సిద్ధార్థ, రాగా చీఫ్ అడ్వైజర్ సిద్ధ ప్రవల్లిక, డైరెక్టర్ డాక్టర్ ఏవి భాస్కరరావు, ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి సుబ్రహ్మణ్యం, అధ్యాపకులు పాల్గొన్నారు. రాగా చీఫ్ అడ్వైజర్ సిద్ధ ప్రవలిక మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు ప్రణాళికలో భాగంగా ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్నామని, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కొరకు మరియు కార్యక్రమాలు చేపట్టేందుకు యాజమాన్యం నుండి పూర్తి సహకారం ఉంటుందని, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

# 7న సర్వసభ్య సమావేశం

**విశాలాంధ్ర-వెలిగండ్ల :** ఈ నెల ఏడో తేదీ మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని మండల అభివృద్ధి అధికారి ఒంగోలు అన్నమ్మ తెలిపారు. మండల అధ్యక్షులు రామన మహాలక్ష్మి అధ్యక్షతన జరగ నున్నందున అధికారులు సమగ్రమైన సమాచారంతో సమావేశానికి రావాలని ప్రజాప్రతినిధులు జడ్పీటిసి, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## జగన్‌ను కలసిన బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-చీమకుర్తి : విజయవాడలో మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా బుధవారం వారి క్యాంప్ ఆఫీసులో కలిసిన ప్రకాశం జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మరియు ప్రకాశం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి వైయస్సార్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డిని కలిసి జిల్లా పార్టీ అంశాలనుపై కొంతసేపు చర్చించారు.

## 'పొలం పిలుస్తోంది'

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మండలంలోని ఎగువ చెర్లోపల్లి, చిలకచర్ల గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ గ్రామం లోని సాగు చేసిన జొన్న, మొక్కజొన్న, మిరప పంటలను సందర్శించి రైతులకు సస్య రక్షణ చర్యలు గురించి తెలిపారు. అలాగే ప్రధాన మంత్రి పసల్ భీమా పథకం గురించి, ఈ పంట గురుంచి రైతులకు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో చైతన్య కుమార్, షేడాక్ బాబు, రైతులు పాల్గొన్నారు.

## 188 సచివాలయ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : బయోమెట్రిక్‌లో హాజరు నమోదు చేయని 188 సచివాలయ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు విధిగా బయోమెట్రిక్ ద్వారా హాజరు నమోదు చేయాలన్నారు.

# మంత్రి డోల సమక్షంలో టీడీపీలో చేరికలు

విశాలాంధ్ర-టంగుటూరు: దళితులకు టిడిపి ఎల్లప్పుడు అండగా ఉంటుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు. బుధవారం టంగుటూరు మండలం జయవరం గ్రామానికి చెందిన 20 దళిత కుటుంబాలు టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షుడు యర్రమోసు సుధాకర్ బాబు, కరవది మోహన్ రావు ఆధ్వర్యంలో వైసీపీని వీడి మంత్రి సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి కండువాలు వేసి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ వైసీపీ దళితులను మోసం చేసిందని అందుకే ఆ పార్టీ వీడి రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్న టిడిపిలో చేరుతున్నారని టిడిపి దళితులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మంత్రి అన్నారు.

## మంత్రి డోల జన్మదిన వేడుకలు

### తరలివెళ్లిన టంగుటూరు నాయకులు

విశాలాంధ్ర-టంగుటూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి జన్మదిన వేడుకలు నాయుడుపాలెంలోని ఆయన నివాసం వద్ద ఘనంగా నిర్వహించారు. టంగుటూరు టీడీపీ నాయకులు మంత్రి స్వామికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, ప్రముఖ పారిశ్రామికవేత్త టంగుటూరు మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కామని విజయ్ కుమార్, టిడిపి సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, కుందేటి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంను చంద్రబాబును కలిసిన సత్య

విశాలాంధ్ర - ఒంగోలు : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని మర్యాదపూర్వకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య బుధవారం కలిసి కొండపి నియోజకవర్గ అభివృద్ధిపై చర్చించినట్లు తెలిపారు.

## భోపాల్ దుర్ఘటన నుంచి పాఠాలు నేర్చుకోని పాలకులు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : భారత పారిశ్రామిక చరిత్రలో మరిచి పోలేని విషాద సంఘటనగా మిగిలిన భోపాల్ దుర్ఘటన నుంచి పాలకులు పాఠాలు నేర్చుకోలేదని, విశాఖ లాంటి ప్రాంతాల్లో అటువంటి ప్రమాదాలే చోటు చేసుకుంటున్నాయని విద్యావేత్త ఎస్.రవిబాబు పేర్కొన్నారు. స్థానిక అరండల్ పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో 'భోపాల్ మృత్యు నగరంగా మారి 40 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా చర్చా కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా రవిబాబు మాట్లాడుతూ యూనియన్ కార్బైట్ ఫ్యాక్టరీ కక్కిన విషంతో భోపాల్ మృత్యు నగరంగా మారి 40 ఏళ్ళు గడిచి పోయాయని, ఇప్పటికీ దాని దుష్ప్రభావాలు భోపాల్ వాసులను వెంటాడుతున్న నేపథ్యంలో అటువంటి దారుణాలు మళ్ళీ జరగకుండా చర్యలు తీసుకోవటంలో ప్రభు త్వాలు పూర్తిగా విఫలమయ్యా యని ఆవేదన వ్యక్తం చేశారు. యోగాచార్యులు అచ్యుత ఇందుశేఖర్ మాట్లాడుతూ ఒక్కసారిగా విషవాయువులు చుట్టుముట్ట డంతో ఏం జరుగు తుందో అర్థంకాక ఊపిరి ఆడక విష వాయువుల బారి నుంచి ప్రాణాలు కాపాడుకోవటానికి పరుగులు తీసిన భోపాల్ వాసులు 10,047 మంది ప్రాణాలు కోల్పోయారని, 5,74,00 మంది విషవాయువులకు గురయ్యార న్నారు. టి.నారపరెడ్డి, వెంకటరత్నం, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న సైకిల్ మెకానిక్

విశాలాంధ్ర-తాడేపల్లి : ఉండవల్లి గ్రామా నికి చెందిన సైకిల్ మెకానిక్ రమణ అనే వ్యక్తి అకౌంట్‌కి ఒడిస్సా రాష్ట్ర మల్కానగిరి గ్రామానికి చెందిన దంకాజ్ మజ్హాహి అనే వ్యక్తికి చెందిన అకౌంట్ నుంచి పొరపాటున లక్ష రూ.లు రావడం తో అవి తన డబ్బులు కావని గ్రహించి తిరిగి బాధితుడి అకౌంట్‌కి లక్ష రూ నగదును రమణ తిరిగి పంపించాడు. రమణ డబ్బులు వెనక్కి పంపించడంతో కృతజ్ఞతతో తిరిగి మూడు వేలు రమణకు బాధితుడు పంపించాడు. సకాలంలో బాధితుడికి పంపించి తన నిజాయితీని నిరూపించు కున్న రమణను గ్రామస్తులు అభినందించారు.

## ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాలపై రోశయ్య చెరగని ముద్ర: చీఫ్ విప్ జీవీ

విశాలాంధ్ర - వినుకొండ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లోనే చెరగని ముద్ర వేసిన అరుదైన వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి దివంగత కొణిజేటి రోశయ్య అని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కొని యాడారు. సౌమ్యుడు, సహన శీలిగానే రాజకీయాల్లో తనదైన శైలిని ప్రదర్శించేవారని తెలిపారు. కొణిజేటి రోశయ్య 3వ వర్ధంతి సందర్భంగా వినుకొండలో జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన స్థానిక నరసరావు పేట రోడ్డులోని సాయిబాబా గుడి వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన చీఫ్ విప్ జీవీ రోశయ్య తనవిలక్షణ శైలితో అజాత శత్రువుగా పేరు తెచ్చుకున్నారని, ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా, తర్వాత తమిళనాడు గవర్నర్‌గానూ సేవలు అందించారని కొనియాడారు.

# వక్ఫ్‌బోర్డు సీఈఓపై సమగ్రంగా దర్యాప్తు చేయించాలి

### రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన మహ్మద్ ఖలీమ్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మైనారిటీ సంక్షేమ శాఖ సెక్రటరీ వారు 2024 నవంబర్ 29వ తేదీన రాష్ట్ర వక్ఫ్ బోర్డు సీఈఓకు జారీ చేసిన మెమోపై కేవలం ఒక కంటి తుడుపు చర్యగా కాకుండా దీనిపై సమగ్రంగా రాష్ట్ర ప్రభుత్వం దర్యాప్తు చేయించాలని ముస్లిం యునైటెడ్ యునైటెడ్ ఫ్రంట్, ముస్లిం జేఏసీ అధ్యక్షులు మహమ్మద్ ఖలీమ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం మాయాబజార్‌లో ఉన్న కార్యాలయము నందు ఏర్పాటు చేసిన మీడియా సమావే శంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత వక్ఫ్ పాలకవర్గం లేకుండానే పలు వక్ఫ్ సంస్థలకు కేర్ టేకర్ కమిటీలను నియమి ంచిన సీఈఓపై పలు విమర్శలు, ఆరోప ణలు రావటంతో మైనారిటీ సంక్షేమ శాఖ సెక్రటరీ మెమో జారీ చేసి కేర్ కమిటీలు నియమించేందుకు వక్ఫ్ బోర్డు చట్టంలో రూల్ పొజిషన్‌ను కోరుతూ వివరణ ఇవ్వాలని మెమో జారీ చేసినట్లు తెలిపారు. సీఈఓగా అర్హత లేని అబ్దుల్ ఖదిర్‌ను తొల గించి తక్షణమే రెగ్యులర్ సీఈ ఓను నియమించా లని కోరుతూ మైనారిటీ డైరెక్టర్ కిషోర్ బాబు 2022 నివేదికను అప్పటి మైనార్టీ సంక్షేమ సెక్రటరీకి పంపినట్లు తెలిపారు. అయినా ఇప్పటికీ వరకు దీనిపై ఎటువంటి చర్య లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హత లేని అబ్దుల్ ఖదిరీ ఇప్పటికీ వక్ఫ్‌బోర్డు సీఈఓగా కొనసాగుతున్నట్లు ఆరోపిం చారు. సీఈఓగా అర్హత లేని అబ్దుల్ ఖదిర్‌కు కేర్ టేకర్ కమిటీ నియ మించే అధి కారం ఉందాఅని ప్రశ్నిం చారు? ఇతను నియమించిన కేర్ టేకర్ కమిటీలను సవాలు చేస్తూ పలువురు న్యాయస్థానాన్ని ఆశ్రయి స్తుండగా దీని పై వాదనలు వినిపించే ందుకు రాష్ట్ర వక్ఫ్‌బోర్డు సంస్థ లక్షల రూపాయలు సీని యర్ అడ్వకేట్‌లకు చెల్లిస్తుందని ఆరోపిం చారు. వక్ఫ్ సొమ్ము దుర్వినియోగం అవుతుందనటానికి ఇంత కన్నా మరో ఉదా హరణ కావాలా అని ప్రశ్నించారు. వక్ఫ్ సంస్థలకు పాలక వర్గాలను నియమించే అధికారం తొలగి ంచే అధికారం రాష్ట్ర వక్ఫ్ పాలక వర్గానికి మాత్రమే ఉంటుందని పేర్కొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణలో ఎస్టీఎఫ్‌ది కీలక భూమిక

### - గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : శాంతిభద్రతల పరిరక్షణలో స్పెషల్ టాస్క్ ఫోర్స్(ఎస్టీఎఫ్)ది కీలక భూమిక అని గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి అన్నారు. ఎస్టీఎఫ్ సిబ్బంది కోసం జిల్లా అదనపు ఎస్పీ (ఏఆర్) ఎ.హనుమంతు ఆధ్వర్యంలో నగరంపాలెం పోలీస్ స్టేషన్ పక్కన గల ఎస్టీఎఫ్ కార్యాలయంపైన నూతన నంగా నిర్మించిన బ్యారక్‌ను బుధవారం ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, ఎస్పీ సతీష్ కుమార్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐజీ మాట్లాడుతూ నిత్యం శాంతిభద్రతల పరిరక్షణలో తలమునకలై శ్రమిస్తున్న ఎస్టీఎఫ్ సిబ్బంది కష్టాన్ని గుర్తించి వారి విశ్రాంతి కోసం ఎస్పీ నూతన బ్యారక్ నిర్మించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ప్రజా సమస్యల పరిరక్షణకై పాటు పడుతున్న పోలీస్ సిబ్బంది సంక్షేమం కోసం ఆలోచించడం అనేది గొప్ప విషయమన్నారు. భవిష్యత్తులో క్షేత్ర స్థాయి సిబ్బంది సంక్షేమం కోసం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టా లని కోరారు. ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ సమయంతో సంబంధం లేకుండా జిల్లాలో ఏ మూలన ఎటు వంటి అత్యవసర పరిస్థితి ఎదురైనా, ఎటువంటి శాంతిభద్రతల సమస్య తలెత్తినా వెంటనే అక్కడకు వెళ్లి అక్కడ పరిస్థితులను చక్కదిద్ద డంలో ఎస్టీఎఫ్ సిబ్బ ంది కృషి వర్ణించ లేనిదన్నారు. బ్యార క్‌ను నిర్మించి అందంగా తీర్చిదిద్ద డంలో కృషి చేసిన అదనపు ఎస్పీ (ఏఆర్) ఎ.హనుమంతు, అడ్మిన్ ఆర్ఐ ఉదయ్ భాస్కర్, వెల్ఫేర్ ఆర్ఐ శివ రామ కృష్ణలను ఎస్పీ అభినందించారు.

# అక్రమణలకు గురవుతున్న బండి చెరువు

విశాలాంధ్ర - రేపల్లె : పట్టణంలోని 4వ వార్డులో ఎన్నో సంవత్సరాలుగా ప్రజలకు అందు బాటులో ఉన్న బండి చెరువు నేడు ఆక్రమణలకు గురై చెరువు మొత్తం పూడిపోయి చెరువు నామరూపాలు లేకుండా ఉంది.ఈ చెరువు ఆక్రమణలకు గురికావడంతో ఉన్న కొద్దిపాటి చెరువు నీరు దట్టమైన పిచ్చి మొక్కలు,గుర్రపు డెక్కతూటికాడ వ్యర్థ పదార్థాలతో నిండిపోయి చెరువు ఆనవాలే లేకుండా ఉంది.దాదాపు 50 సంవత్సరాలకు పైగా చెరువు నీరు చుట్టుపక్కల వార్డుల ప్రజలు ఉపయోగించుకుంటూ తమ యొక్క పశువులను,ఇందులో శుభ్రంగా కడుక్కుని ఇంటికి తోలుకొని వెళ్తూ ఉండే వారు.అలాంటి బండి చెరువు నేడు ఆక్రమణలకు గురికావడంతో చుట్టుపక్కల ప్రజలు చెరువులోనే గృహాలు నిర్మించుకుంటూ ఉన్నారు.కొంతమంది ఈ చెరువును పూడ్చివేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం సాగించేందుకు సన్నాహాలు చేస్తున్న క్రమంలో కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వం మారడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని నిలిపివేసి ఇళ్లకే పరిమిత మయ్యారు.ఆక్రమణలకు గురైన బండి చెరువును మున్సిపల్ అధికారులు పరిరక్షించి చెరువులోని వ్యర్థపదార్థాలను,గుర్రపు డెక్క,దట్టమైన పిచ్చి మొక్కలను తొలగించి బండి చెరువును సంరక్షించాలని ఆ వార్డు ప్రజలు,పట్టణ ప్రజలు,నిర్వాసితులు మునిసిపల్ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.ఇదిలా ఉండగా చెరువు చుట్టుపక్కల ఆక్రమించుకుని పక్కా గృహాలు నిర్మించుకున్న యజమానులకు రేపల్లె మున్సిపాలిటీ కమిషనర్ నోటీసులు జారీ చేశారు.వారం రోజు లోపల సంబంధిత యజమానులు తమ గృహాలను తొలగించుకోవాలని లేనియెడల మున్సిపల్ అధికారులే యంత్రాల సహాయంతో తొలగించి అందుకే ఖర్చును యజమాల నుండి వసూల్ చేయడం జరుగుతుందని కమిషనర్ ఈ సందర్భంగా యజమాలకు పంపిన నోటీసుల్లో పేర్కొన్నారు.ఇది ఇలా ఉండగా సంబంధిత యజమానులు వెంటనే టీడీపి సీనియర్ నాయకులు శివప్రసాద్ వద్దకు, మంత్రి అనగాని సత్యప్రసాద్ దృష్టికి తీసుకుని వెళ్లారు.ఇందుకు స్పందించిన మంత్రి సత్యప్రసాద్ కొద్ది సమయం సంబంధిత యజమానులకు ఇస్తున్నట్లు తెలపటంతో ప్రస్తుతానికి సమస్య జటిలం కాకుండా నిలిచిపోయింది.

- గుర్రపు డెక్క తూటికాడలతో దట్టంగా పెరిగి పోయిన బండి చెరువు
- ఆక్రమణదారులకు మున్సిపల్ శాఖ నోటీసులు
- బండి చెరువులో రియల్ ఎస్టేట్ వ్యాపారాలు

## గోగులం షెడ్ల నిర్మాణాలు పూర్తిచేయాలి

విశాలాంధ్ర-పర్చూరు: గోగులం షెడ్ల నిర్మాణాలు తక్కువ కాలపరిధిలో పూర్తిచేయాలని బాపట్ల జిల్లా సీనియర్ క్వాలిటీ కంట్రోల్ అధికారి పి.శాంతా రావు తెలిపారు. స్థానిక ఉపాధి హామీ పథకం కార్యాలయంలో బుధవారం పర్చూరు, చీరాల నియోజవర్గాల పరిధిలోని ఆరు మండలాల సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షెడ్ల నిర్మాణంలో తక్కువ వ్యయంతో నాణ్యమైన వాటిని నిర్మించి లబ్ధిదారులకు అందించాలని తెలిపారు. షెడ్ల నిర్మాణ కొలతలు, నాణ్యతపై అవగాహన కల్పించారు. సమావేశంలో ఏపీఓ బుల్లియ్య, ఏపీఓలు, సిబ్బంది ఉన్నారు.

## విత్తన శుద్ధితో తెగుళ్ళు నివారణ

విశాలాంధ్ర-పర్చూరు: శనగ విత్తన శుద్ధితో తెగుళ్ళు నివారణ అవుతుందని సహాయ వ్యవసాయ సంచాలకులు నాగభైరు మోహనరావు తెలిపారు. మండలంలోని అన్నంభొట్లవారి పాలెం, తన్నీరువారిపాలెం గ్రామాల్లోని పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఆయన మాట్లా డుతూ విత్తన శుద్ధికి కప్టెన్ లేదా థైరామ్ లేదా టేబుకోనాజోల్ 1.5 గ్రాములతో శుద్ధి చేయాలని తెలిపారు. పొగాకు పంటపై సస్యరక్షణ చర్యలు తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామ్మోహనరెడ్డి, సర్పంచ్ నాగేశ్వరరావు, వెంకటరావు, వీఏఏలు హేమవర్ధిని, శ్రీకాంత్, కార్యదర్శులు, వీఆర్ఏలు ఉన్నారు.

## లారీ-బైక్ ఢీకొని ఒకరికి గాయాలు

విశాలాంధ్ర - బల్లికురవ : లారీ బైకు ఢీకొన ఘటనలో ఒకరు గాయాలైన సంఘటన బుధవారం మండల కేంద్రమైన బల్లికురవలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం అద్దంకి వైపు నుండి సంతమాగులూరు వైపు వెళుతున్న లారీ మార్టూరు వైపు వెళ్తున్న బైకును నాలుగు రోడ్ల కూడలిలో ఢీకొనడంతో బైక్‌పై వెళుతున్న భార్యాభర్తలు గోవిందయ్యకు స్వల్ప గాయాలు కాగా నాగలక్ష్మికి రక్తపు గాయాలయ్యాయి.వారిని స్థానికులు దగ్గరలోని వైద్యశాలకు తీసుకెళ్లి ప్రథమ చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం చిలకలూరిపేట ఆసుపత్రికి తరలించారు.

## రోటరీ ఆధ్వర్యంలో ఘంటసాల జయంతి

విశాలాంధ్ర - అద్దంకి : ప్రముఖ సినీ నేపథ్య గాయకుడు పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు 102వ జయంతి వేడుకలను రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం అద్దంకిలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద గల ఘంటసాల విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా విశ్రాంత ఆర్జెడి దేవ పాలన మాట్లాడుతూ ఘంటసాల అమర గాయకుడని,ఆయన సినీ గీతాలే కాకుండా ఆయన వ్యాఖ్యానంతో పాడి ఆలపించిన భగవద్గీత తెలుగువారి ప్రతి ఇంట్లో ప్రతిరోజు మనం వింటామని పేర్కొన్నారు. జ్యోతి చంద్రమౌళి మాట్లాడుతూ ఘంటసాల స్వాతంత్ర పోరాటంలో కూడా పాల్గొన్న చరిత్ర ఉన్నదని,ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఆవిర్భావ పోరాటంలో ఆనాడు పొట్టి శ్రీరాములుకి మద్దతు తెలిపారని పేర్కొన్నారు. రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య,కార్యదర్శి చుండూ రి మురళి సుధాకర్ రావు,మల్లాది శ్రీనివాసరావు,సంధిరెడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు సర్టిఫికెట్లు పంపిణీ

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలోని పూనూరు గ్రామంలోని దివ్యాంగులకు డాక్టర్ సర్టిఫికెట్లను టీడీపీ నాయకులు పంపిణీ చేశారు. పర్చూర్ వైద్యశాలకు చెందిన డాక్టర్ ఆంజనేయులు సర్టిపై చేసి వికలాంగులుగా గుర్తించి సర్టిఫికెట్లను మంజూరు చేయగా,వారికి టిడిపి నాయకులు లబ్ధిదారుల గృహాలకు వెళ్లి స్వయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వీరప్పనేని వాసు,వంకాయలపాటి సుబ్బారావు,వరదబాబు,దరువురి వీరయ్య చౌదరి,బట్టు శ్రీనివాసరావు, రామకృష్ణ, గుమ్మడి సుధీర్,భాష,ఆర్.బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో వీఆర్వో మృతి

విశాలాంధ్ర - చెరుకుపల్లి : మండల పరిధిలోని బలుసులపాలెం గ్రామంలో వీఆర్వోగా విధులు నిర్వహిస్తున్న అబ్దుల్ అజీజ్ (51) మంగళవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. ఆయన గతంలో ఆరేపల్లి, తూర్పు పాలెం, కనగాల గ్రామాల్లో పనిచేశారు.సాధారణ బదిలీలలో భాగంగా కొంతకాలం క్రితం బలుసులపాలెం గ్రామానికి వచ్చారు.మృతునికి భార్య,ఇద్దరు కుమార్తెలు కుమారుడు ఉన్నారు.వీఆర్వో మృతి పట్ల తహసీల్దార్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.ఆయన భౌతికకాయాన్ని ఆర్ఐ మౌనిక, మండల వీఆర్వోలు సందర్శించి నివాళులర్పించారు.అజీజ్ మృతితో ఆయన స్వగ్రామం చిన్నమట్లపూడిలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## ఎంపిక పాఠశాలల్లోనే రాష్ట్రీయ సర్వేక్షణ్ పరీక్షలు

విశాలాంధ్ర - చీరాల : దేశంలో ప్రభుత్వ ప్రైవేటుబడుల్లో చదువుతున్న విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను అంచనా వేసేందుకు జాతీయ విద్య పరిశోధన శిక్షణ మండలి (ఎన్సీఈఆర్టీ)లోని స్వతంత్ర సంస్థ పరాఖ్ సర్వే పరీక్ష చీరాలలోని పలు పాఠశాలల్లో నిర్వహించారు. రాష్ట్రీయ సర్వేక్షణ్-2024 పేరుతో రాష్ట్రంలో ఎంపికచేసిన పాఠశాలల్లో విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. 3,6,9 తరగతులు చదువుతున్న విద్యార్థులకు తరగతుల వారీగా భాష, గణితం, సామాన్యశాస్త్రం,సాంఘిక శాస్త్రం సబ్జెక్టుల నుంచి ప్రశ్నలు,వీటికి అదనంగా విమర్శనాత్మక ఆలోచన, సమస్యలను పరిష్కరించే నేర్పు,విశ్లేషణ నైపుణ్యాలపైన ప్రశ్నలు ఇచ్చినట్లు చీరాల ఉపవిద్యాధికారి అబ్బరాజు శ్రీనివాసరావు తెలిపారు. మండల విద్యా శాఖాధికారిణి-2,పి సుధారాణి,ఆర్వీ రమణ,వెలుగొండ రెడ్డి పాల్గొన్నారు.

## ఉద్యాన పంటలతో అధిక ఆదాయం

విశాలాంధ్ర - అద్దంకి : ఉద్యాన పంటల సాగుతో అధిక ఆదాయం పొందవచ్చని ఉద్యాన శాఖ అధికారిణి ఎస్.దీప్తి తెలిపారు.బుధవారం నాగులపాడు,వేలమూరిపాడు గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కూరగాయలు సాగు చేసిన రైతులకు ఎకరాకు 8 వేలు,పూలు సాగు చేసిన రైతులకు ఎకరాకు రూ. 6200లు ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు.మినీ ట్రాక్టర్,ట్రాక్టర్ మౌంటెడ్ స్ప్రేయర్,తైవాన్ స్ప్రేయర్లు రాయితీపై అందిస్తున్నట్లు తెలిపారు.కోల్డ్ రూంలు,ప్యాక్ హౌస్‌లకు రాయితీ అందిస్తున్నట్లు తెలిపారు.మండల వ్యవ సాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ మాట్లాడుతూ వర్షాలకు రైతులు అప్రమత్తంగా ఉండాలని,భూములలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని సూచించారు. గ్రామ వ్యవసాయ సహాయకులు అనూష పాల్గొన్నారు.

## నాటుసారా స్వాధీనం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఎస్సై బి.శ్రీహరి సిబ్బందితో కలిసి చీరాల మండలం ఈపురుపాలెం గ్రామంలోని వివిధ ప్రదేశాలలో దాడులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్ద ఉన్న మూడు లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎక్సైజ్ చట్ట ప్రకారం నాటు సారా కలిగి ఉండుట, రవాణా చేయుట,అమ్ముట నేరమన్నారు.

## షేక్ బషీర్‌కు ఘననివాళులు

విశాలాంధ్ర-గిద్దలూరు : అర్థవీడు గ్రామంలో మృతి చెందిన రిటైర్డ్ ఎంపీడీఓ షేక్ బషీర్ మృతి పట్ల గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణకిషోర్ రెడ్డి విచారం వ్యక్తం చేస్తూ వారి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేశారు.

## నేటి నుండి రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలో నేటి నుండి రెవెన్యూ సదస్సులు జరుగుతాయని తహసీల్దార్ కే.రవికుమార్ తెలిపారు.5,6,7 తేదీల్లో అనంతవరంలో,9,10,11 తేదీల్లో యనమదలలో,12,13,16,పోలూరులో,17,18,19,20, పూనూరులో,21,23,24,జాగర్లమూడిలో,26,27,28,వింజనంపాడులో,30,31,2,గన్నవరంలో, 3,4,6, యద్దనపూడి గ్రామంలో,రెవెన్యూ సదస్సులో జరుగుతాయని తెలిపారు.రైతులు తమకు సంబంధించిన భూ సమస్యలు ఉంటే పరిష్కరించుకోవాలని ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## రోశయ్య సేవలు ఎనలేనివి

విశాలాంధ్ర - చీరాల : ఎమ్మెల్యేగా కొణిజేటి రోశయ్య చీరాలను అభివృద్ధి పథంలో నడిపారని వైఎస్ఆర్సీపీ చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ అన్నారు.బుధవారం మాజీ ముఖ్యమంత్రి రోశయ్య మూడవ వర్ధంతి సందర్భంగా చీరాల పట్టణంలోని రోశయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కరణం వెంకటేష్ మాట్లాడుతూ చీరాల ఎమ్మెల్యేగా,ఆర్థిక శాఖ మంత్రిగా,ముఖ్యమంత్రిగా రోశయ్య చీరాల,రాష్ట్ర ప్రజలకు ఎనలేని సేవలు చేశారన్నారు.రాజకీయ చాణక్యుడిగా పేరుగాంచిన రోశయ్య అందరికీ ఆదర్శప్రాయుడన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి - సీఐ అహ్మద్‌జానీ

విశాలాంధ్ర - బాపట్ల : ఆటో డ్రైవర్లు రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని పట్టణ సీఐ అహ్మద్‌జానీ తెలిపారు. బుధవారం బాపట్ల పట్టణంలో ఉన్న ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఆటో డ్రైవర్స్ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి డ్రైవింగ్ సమయంలో యూనిఫామ్ తప్పకుండ ధరించాలన్నారు.ఆటోలకు సంబంధించిన పత్రాల జిరాక్స్ కాపీలను వెంట ఉంచుకోవాలన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవాలన్నారు. మద్యం సేవించి ఆటోలను నడుపరాదని టాఫిక్ అంతరాయం కలిగే విధంగా వాహనాలను నిలుపరాదన్నారు. ఆటోలలో ప్రయాణించిన వ్యక్తుల ప్రవర్తన పై అనుమానం వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఎవరైన ఆకతాయిలు మహిళల పట్ల, బాలికల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన, వెంటపడి వేధిస్తున్న వెంటనే పోలీసులకు సమాచారం అందించి నేర నియంత్రణలో పోలీస్ శాఖకు సహకరించాలని సూచించారు.

## మొక్కజొన్న పొలాలను సందర్శన

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలంలోని బుర్లవారిపాలెం, పిట్టువారిపాలెం,విజయలక్ష్మీపురం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.క్షేత్ర సందర్శనలో భాగంగా మొక్కజొన్న పొలాలను సందర్శించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ఐ.సుమతి మాట్లాడుతూ రైతులు రబీ కాలంలో పండించిన పంటలన్నిటిని ఈ పంట నమోదు చేయించు కోవాల్సిందిగా కోరారు.వరి,మొక్కజొన్న,మినుము పంటలను పిఎం ఫసల్ భీమా యోజన పథకం ద్వారా పంటలభీమా త్వరగా చేయించుకోవడానికి తుది గడువు డిసెంబర్ 15వ తేదీ అని,వరి పంటకు మాత్రం డిసెంబరు 30 అని తెలిపారు.ఖరీఫ్ సీజన్లో పండించిన వరి ధాన్యాన్ని ఆర్ఎస్కేల ద్వారా కొనుగోలు చేయటం జరుగుతుందన్నారు. మొక్కజొన్నలో కాండం తొలుచు పురుగు,కత్తెర పురుగు నివారణ చర్యల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు హదస్సా,శ్రావ్య, జడ్‌బీఎన్ఎఫ్ సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చెత్త వ్యర్థాలు తొలగింపు

విశాలాంధ్ర - నిజాంపట్నం : నిజాంపట్నం పంచాయతీని పారిశుద్ధ్య రహితంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు నిజాంపట్నం పంచాయతీ కార్యదర్శి మోడి శ్రీనివాసరావు తెలిపారు.నిజాంపట్నం నుంచి పాలరేవు వెళ్లే రహదారి మార్గంలోని ఫిషర్మేన్ కాలనీ సమీప ప్రాంతంలో చెత్త, వ్యర్థాలు పేరుకుపోయి దుర్గంధం వెదజల్లడంతో వాహనదారులు,పాదాచారులు ఇబ్బందులు పడుతున్నారన్న సమస్య నిజాంపట్నం పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు దృష్టికి వచ్చింది.దీంతో వెంటనే స్పందించిన అయన బుధవారం పారిశుద్ధ్య కార్మికులచే చెత్త,వ్యర్థాలను దగ్గరుండి తొలగింప చేసి బ్లీచింగ్ చల్లించారు.అలాగే మండల కేంద్రమైన నిజాంపట్నంలోని పలు ప్రాంతాలలో ఉన్న చెత్త, వ్యర్థాలను పారిశుద్ధ్య కార్మికులచే తొలగింపజేశారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి

శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలు తమ ఇళ్లలోని చెత్తను ఎక్కడ పడితే అక్కడ పడేయకుండా ఇళ్లల్లో డస్ట్ బిన్లను ఏర్పాటు చేసుకొని చెత్తను అందులో వేసుకోవాలని, వీధుల్లో పంచాయతీ పారిశుద్ధ్య వాహనం వచ్చినప్పుడు ఆ చెత్తను అందులో వేయాలని సూచించారు.

# పాస్ ఉంటేనే అనుమతి: ఎస్పీ తుషార్‌డూడి

విశాలాంధ్ర - బాపట్ల : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 7వ తేదీన బాపట్లలో జరిగే మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమానికి పాస్ ఉంటేనే అనుమతి ఉంటుందని ఎస్పీ తుషార్‌డూడి తెలిపారు. సీఎం పర్యటనలో అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. ముఖ్యంగా హెలిప్యాడ్ వద్ద, బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాల వద్ద పటిష్టమైన

బందోబస్తు ఉంటుందన్నారు. బాపట్లలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు చోటు లేకుండా ముందస్తు భద్రత చర్యలు తీసుకుంటున్నామన్నారు. సమావేశానికి హాజరయ్యే వారికి మాత్రమే ఆహ్వాన పత్రాలు అందజేస్తామన్నారు. పాఠశాల ప్రవేశ ద్వారం నుంచి వచ్చేవారిని క్షుణ్ణంగా తనిఖీ చేస్తామన్నారు. ప్రభుత్వం నుండి ఆహ్వాన పత్రాలు, పాసులు ఉన్నవారిని మాత్రమే సభా ప్రాంగణంలోకి అనుమతిస్తామన్నారు. ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలని ఆయన సూచించారు. సాధారణ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామన్నారు. డిఎస్పీ రామాంజనేయులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా టీడీపీ సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర - నిజాంపట్నం : మండలంలోని నిజాంపట్నం, ఆముదాలపల్లి పంచాయతీలలో మంత్రి అనగాని సత్యప్రసాద్,టీడీపీ నేత అనగాని శివప్రసాద్ ఆదేశాల మేరకు నిజాంపట్నం జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య ఆధ్వర్యంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ముమ్మరంగా జరుగుతుంది.బుధవారం ఆముదాలపల్లిలో గ్రామ టీడీపీ నాయకులు పందరబోయిన శ్రీనివాసరావు గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ టీడీపీ సభ్యత్వ నమోదు చేశారు.ఈ సందర్భంగా నర్రా సుబ్బయ్య మాట్లాడుతూ టీడీపీ కార్యకర్తలు,అభిమానులు తప్పనిసరిగా టీడీపీ సభ్యత్వ నమోదు చేసుకోవాలన్నారు.పార్టీ కార్యకర్తల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమన్నారు.సభ్యత్వ నమోదుతో కార్యకర్తకు,వారి కుటుంబానికి ఒక భరోసా లభిస్తుందని తెలిపారు.శాశ్వత సభ్యత్వ నమోదుకు రూ.లక్ష, సాధారణ సభ్యత్వ నమోదుకు రూ.100 రుసుము చెల్లించాలన్నారు.గతంలో

ప్రమాద బీమా రూ.2 లక్షలు ఉండగా ప్రస్తుతం రూ.5 లక్షలకు పెంచారని చెప్పారు.సభ్యత్వ నమోదు చేసుకున్న ప్రతి ఒక్క కార్యకర్తకు రూ.5 లక్షల ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు.అందుచేత టీడీపీ కార్యకర్తలు, అభిమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సభ్యత్వం నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

### నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే

# ఎన్ఏఎస్ పరీక్ష కేంద్రం తనిఖీ

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : దోర్నాల మండలంలో జాతీయ సాధన సర్వేలో భాగంగా మండలంలోని 2 పరీక్ష కేంద్రాలలో పరఖ్ రాష్ట్రీయ సర్వేక్షన్ జాతీయ స్థాయి సామర్థ్యాల అంచనా పరీక్షలను బుధవారం నిర్వహించడమైనది. ఏపీ మోడల్ స్కూల్‌లోని పరీక్షా కేంద్రం ను యంఈఓ 2 యం.కొండలరావు,రవీంద్ర ఉన్నత పాఠశాలలోని పరీక్షా కేంద్రం ను ఎంఈఓ-1 బి. మస్తాన్ నాయక్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాలలో పరీక్షకు హాజరైన విద్యార్థుల సంఖ్య,సౌకర్యాలను పరిశీలించారు.పరీక్షల నిర్వహణపై పరిశీలకులకు సూచనలు చేశారు.ఈ పరీక్షల ద్వారా జాతీయ స్థాయిలో విద్యార్థుల సామర్థ్యాలను

అంచనా వేయనున్నట్లు, సమగ్ర జ్ఞానాభివృద్ధిలో సామర్థ్యాల అంచనాలను సమీక్షించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఆర్పీలు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జగన్ వాస్తవాల గ్రహించాలి

**మంత్రి డోలా బాలవీరాంజనేయులు**

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భ్రమలో బ్రతుకుతున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గత ప్రభుత్వం ఫీజులు బకాయిలు పెట్టి విద్యార్థులను ఇబ్బంది పెట్టింది. వైసీపీ హయాంలో చెల్లించలేదని కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులను పరీక్షలు రాయనివ్వలేదు. ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మేము చర్యలు తీసుకున్నాం. కమీషన్ల గురించి మాట్లాడే అర్హత జగన్ రెడ్డికి లేదు..అవినీతి, కమీషన్లలో అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్ర పరువు తీసిన వ్యక్తి జగన్ అని అన్నారు. దళితుల గురించి మాట్లాడే అర్హత వైసీపీ నాయకులకు లేదు. దళిత శాసనసభ్యులపైనే జగన్ దాడి చేయించాడు. వైసీపీ పాలనలో దళితులకు శిరోముండనం చేశారు..దళితుడైన డ్రైవర్ సుబ్రమణ్యంను చంపి డోర్ డెలివరీ చేశారు.అలాంటిది ఇప్పుడు దళితుల గురించి మాట్లాడితే ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. జగన్మోహన్ రెడ్డి ఇప్పటికైనా వాస్తవాలు గ్రహించాలి, భ్రమలో ఉంటే పూర్తిగా పతనం అవుతారని మంత్రి అన్నారు.

## 6 నుండి రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర - మార్టూరు : రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న రెవిన్యూ సదస్సులలో భాగంగా డిసెంబర్ 6వ తేదీ నుండి జనవరి 8వ తేదీ వరకు రెవిన్యూ సమస్యల పరిష్కారం కోసం గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులు నిర్వహించను న్నట్లు మండల తహసీల్దార్ టీ. ప్రశాంతి బుధవారం ఒక ప్రకట నలో తెలిపారు. ఈ నెల 6వ తేదీ ఉదయం 10 గంటలకు కోనంకి గ్రామ సచి వాలయం,మధ్యాహ్నం రెండు గంటలకు చిమ్మిరిబండ గ్రామం, 10న ఇసుక దర్శి,13న బబ్బేపల్లి, మధ్యాహ్నం రాజుగారిపాలెం గ్రామాలు,17న నాగరాజుపల్లి, 19న ఉదయం రాజుపాలెం మధ్యాహ్నం, దేగరమూడి గ్రామాలు,21వ తేదీ లక్కవరం,23న జంగమహేశ్వరపురం,27నమార్టూరు,30వ తేదీ జొన్నతాళి,జనవరి 2వ తేదీ వలపర్ల,నాలుగవ తేదీ బొల్లాపల్లి, ఆరవ తేదీ కోలలపూడి,8వ తేదీ ద్రోణాదుల గ్రామ సచివాలయాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ తెలిపారు.

# సమగ్ర యజమాన్య పద్ధతులు పాటించాలి

విశాలాంధ్ర-పామూరు : పంట పొలాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని కే రాధ అన్నారు. బుధవారం మండలంలోని దాది రెడ్డిపల్లి, పడమర కట్టకింద పల్లి పంచాయతీలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో కంది, శనగ,మినుము పంటలను పరిశీలించారు.పంటలలో తెగుళ్లు చీడపీడల నివా రణకు సస్యరక్షణ చర్యలును రైతులకు వివరించారు.

**రాజుపాలెం, ముడి వేములల్లో....**

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రిపురాంతకం మండలంలో రాజుపాలెం మరియు ముడివేముల రైతు సేవా కేంద్రం పరిధిలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో త్రిపురాంతకం మండల వ్యవసాయ అధికారి శ్రీమతి కే .నీరజ మరియు ప్రకాశం జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి శ్రీమతి ఏ .శైలజా రాణి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ శైలజ మాట్లాడుతూ వరి మొక్కజొన్న కంది మరియు మిరప పంటలలో ఆచరించవలసిన సమగ్ర యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు వివరించడం జరిగింది. ఇప్పుడు కందిలో గూడ పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నట్లు గమనించడం జరిగింది అన్నారు. ఈ గూడ పురుగు నివారణకు ఇమామెక్టిన్ బెంజోయేట్ అను మందును 80 గ్రాములు ఒక ఎకరానికి లేదా ఫ్లుబెండమైడ్ 40 మిల్లీలీటర్లు ఒక ఎకరానికి పిచికారి చేయాలని

సూచించారు. వరిలో ఈ వర్షాలకి మానిపండు తెగులు గమనించడం జరిగింది దీని నివారణకు ప్రోపికొనజోల్ ఎకరానికి 200 మీ లీ పిచికారి చేయాలని సూచించారు.వరిలో ఉల్లికోడు ఉధృతి ఎక్కువగా ఉన్నందున నారు నాటిన 20 రోజుల వ్యవధిలో కార్బో ఫ్యూరాన్ 3 జి గుళికలను ఎకరాకు 10 కేజీల చొప్పున వేయాలని సూ చించారు. అనంతరం రైతులకు వివిధ పంటలకు సంబంధించిన కర దీపికలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతు సేవ కేంద్ర సిబ్బంది లక్ష్మణ్ నాయక్ ధనుష్యా శ్రీ, రైతులు పాల్గొన్నారు.

**పిటికాయగుల్లలో.....**

విశాలాంధ్ర-బేస్తవారిపేట : మండలంలోని పిటికాయగుల్ల, వంగపాడు గ్రామాల్లో బుధవారం మండల వ్యవసాయాధికారిణి జక్కం మెర్సీ

ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2024 రబీ సీజన్ లో వేసిన పంటలకు ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పథకం కింద పంటల భీమా ప్రీమియంను రైతులు ఐసీఐసీఐ లాంబార్డ్ ఇన్సూరెన్స్ కంపెనీకి బేస్తవారి పేట సీఎస్ఈ సెంటర్ లలో కట్టుకోవాలని, దీని ద్వారా ఏదైనా ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలకు నష్టం వాటిల్లినట్లయితే ఇన్సూరెన్స్ కంపెనీ వారి నుండి నష్టపరిహారం (పంటల భీమా)ను పొందవచ్చని తెలిపారు. ఈ రబీ సీజన్ లో వేసిన శనగ, మిరప, వరి, మొక్క జొన్న, జొన్న, మినుము పంటలకు మాత్రమే ఇన్సూరెన్స్ ప్రీమియం కట్టుకోవాలన్నారు. రైతులు బీడు భూములకు, పంట వేయని భూములకు అనవసరంగా ఇన్సూరెన్స్ ప్రీమియం చేయవద్దని సూచించారు. పంటల భీమా ప్రీమియం ఈ-పంట నమోదు ఆధారంగానే రైతులకు పంటల భీమా చెల్లించడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ విస్తరణాధికారి నారా ఆది గణేష్, గ్రామ వ్యవసాయ సహాయకులు కొండారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికుల వేతనాలు చెల్లించాలి

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక పంచాయతీ కార్యాలయంలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు గత 8 నెలలు, స్వచ్ఛ భారత్ కార్మికులకు 3 నెలలుగా వేతనాలు చెల్లించ లేదని, వెంటనే చెల్లించాలంటూ సీఐటీయు మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నిరసన తెలిపారు. అధిక ధరలతో ఇల్లు గడవని ఇబ్బందికర పరిస్థితుల్లో వేతనాలు నెలల తరబడి ఇవ్వక పోతే తాము ఎలా బ్రతకాలంటూ వారు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పిల్లల విద్య, కుటుంబస్తుల వైద్యం, విద్యుత్ చార్జీలు, ఇంటి అద్దెలు వంటి ఎన్నో తమపై భారాన్ని మరింత పెంచుతున్నాయని, అప్పులు సైతం దొరకని దీన స్థితికి చేరామంటూ వాపోయారు. వెంటనే వేతనాలు చెల్లించి తమను ఆదుకోవాలంటూ కోరారు. కార్యక్రమంలో సీఐటీయు మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య, కుందుర్తి అనిల్, కొండా యేసుదాసు, బాలకోటయ్య, లూకయ్య తదితరులున్నారు.

## ఘనంగా లలిత్ సాగర్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-దర్శి : దర్శి నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి భర్త డాక్టర్ కడియాల లలిత్ సాగర్ జన్మదిన వేడుకలు టీడిపి కార్యాలయం వద్ద జన్మదిన వేడుకలు తెలుగు తమ్ముళ్లు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధులు గా కడియాల రమేష్, మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, కడియాల శివ పాల్గొని కేక్ కట్ చేసి డాక్టర్ లలిత్ సాగర్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. తదుపరి అన్నదానా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గంలోని వివిధ హోదాల్లో ఉన్న సీనియర్ టీడిపి నాయకులు మరియు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పాఠశాలను ఎంఈఓ 2 తనిఖీ

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని గార్లదిన్నె నాగిరెడ్డిపల్లి పంచాయతీలో గల కెనాగంపల్లి గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలను ఎంఈఓ 2 బి నరసింహారావు బుధవారం తనిఖీలు నిర్వహించారు. పలు రికార్డులను పరిశీలించి మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఉపాధ్యాయులకు విద్యాబోధనపై పలు సూచనలు సలహాలు చేశారు. విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి ద్వారా సమాధానాలు రాబట్టారు. ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు సిఆర్పిలు పాల్గొన్నారు.

## గానగంధర్వుడు 'ఘంటసాల'కు ఘన నివాళి

విశాలాంధ్ర-ఒంగోలు : తన అజరామరమైన గాత్రంతో తెలుగు పాటను సుసంపన్నం చేసిన గానగంధర్వుడు పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు అని ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వెంకట శ్రీనివాసులు అన్నారు. పద్మశ్రీ ఘంటశాల, ఎస్వీ రంగారావు సాంస్కృతిక సేవా సమితి ఆధ్వర్యంలో ఘంటశాల 102వ జయంతి సందర్భంగా సివి ఎన్ రీడింగ్ రూమ్ ఆవరణలో ఉన్న ఆయన విగ్రహానికి కళాకారులు, గాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సంస్థ నిర్వాహకులు ఆకుల శ్రీనివాసరావు, వి.కనకరావు ఆధ్వర్యంలో జరిగిన జయంతి వేడుకల్లో ముఖ్యఅతిధిగా పాల్గొన్న పొన్నూరు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మూడు వేలకుపైగా గీతాలను ఆలపించటమే కాకుండా భగవద్గీతలోని శ్లోకాలను ఆలపించి చిరకీర్తిని పొందారన్నారు. కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుతో

సత్కరించటమే కాకుండా తిరుమల తిరుపతి దేవస్థాన ఆస్థాన సంగీత విద్వాంసులుగా నియమించటం జరిగిందన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో క్విట్ ఇండియా ఉద్యమంలో 18 నెలలు జైలుజీవితాన్ని అనుభవించి స్వాతంత్ర్య సమరయోధునిగా కీర్తిగడించారన్నారు. కార్యక్రమంలో గాయనీ గాయకులు పెండ్యాల సాయి మాస్టర్, ఎన్నూరు నాగేశ్వరరావు, ఐ.మురళీకృష్ణ, మా మూర్తి, చల్లా నాగేశ్వరరావు, ఓరుగంటి ప్రసాద్, యు.కోటేశ్వరరావు, భాస్కరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేసి మిఠాయిలు పంచిపెట్టారు.

## చెన్నకేశవస్వామి ఆలయంలో ఎమ్మెల్యే ముత్తుముల పూజలు

విశాలాంధ్ర-గిద్దలూరు : పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గంలోని కారంపూడి గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందారెడ్డి ఆధ్వర్యంలో పల్నాటి వీరులను స్మరించుకుంటూ యేటా నిర్వహించే వీర్ల అంకాలమ్మ తిరునాళ్ల కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని వీర్ల అంకాళమ్మ ఆలయం మరియు శ్రీ చెన్నకేశవ స్వామి వారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏ సందర్భంగా ముఖ్య అతిథులకు భారీ ఘజమాల వేసి ఘనంగా సన్మానించారు.

## పారిశుద్ధ్య పనులు పరిశీలించిన ఛైర్‌పర్సన్

విశాలాంధ్ర- తెనాలి : పట్టణంలో 23వ వార్డులో తెనాలి మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక విస్తృతంగా పర్యటించారు. అచట శానిటేషన్ పనులను పరిశీలించారు. శానిటేషన్ సిబ్బందికి సూచనలు ఇస్తూ నేడు జరుగుతున్నది చలికాలమని, ఈ కాలంలో శుభ్రతకు ప్రాముఖ్యత ఇవ్వాలని చెప్పారు. కార్మికులందరూ తమంతట తాము తమపనిగా భావించి వార్డులో శుభ్రంగా ఉండేటట్లు చూస్తూ వార్డు ప్రజలకు కూడా శుభ్రత గురించి అవగాహన కలిగించాలని చెప్పారు. మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీపతి కార్మికులందరికి ప్రతి రోజు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ హెలెన్ నిర్మల, సునీల్‌కుమార్, సాంబశివరావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈ-పంట నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలో రబి సీజన్లో సాగుచేసిన పంటలకు ఈ పంట నమో విధిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి కె ప్రసన్న రంగా లక్ష్మి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని చింతకుంట్ల, సిద్దవరం, వాగుమడుగు గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించి ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు. రబి సీజన్లో సాగు చేసిన పంటలకు ఈ పంట నమోదును ఆయా గ్రామాల పరిధిలోని గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా నమోదు చేయించుకోవాలని పంటల భీమా ప్రీమియం ఈనెల 15 లోపు మీ సేవ కేంద్రాల్లో గాని సిఎస్సి కేంద్రాల్లో గాని చెల్లించాలన్నారు. ఆయా గ్రామాల్లో సాగుచేసిన పంటలు ను పరిశీలించి, పంటలపై ఆశించెడి తెగుళ్లు నివారణ పై వివరించారు. రైతులకు సూచనలు సలహాలు చేశారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల గ్రామ వ్యవసాయ సహాయకులు రమేష్ రైతులు పాల్గొన్నారు.

## కృష్ణ కిషోర్ ఆర్థిక సాయం

విశాలాంధ్ర-గిద్దలూరు : మండలంలోని ముండ్లపాడు గ్రామానికి చెందిన సున్నా సోమ లింగం ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వారి కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారనే విషయం తెలుసుకున్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం ఉదయం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి సున్నా వసుంధరకు రూ. 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ముండ్లపాడు సర్పంచ్ కడియం శేషగిరి, రామచంద్రారెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర epaper.visalaandhra.com గురువారం 05 । డిసెంబరు । 2024

## బీమాయోజనపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర - రేపల్లె : డెల్టా రైతులు ఫసల్ బీమా యోజన, వాతావరణ బీమా యోజన గురించి అవగాహన ఉండాలని మండల వ్యవసాయశాఖ అధికారి ఆర్.విజయ్ బాబు రైతులకు అవగాహన కల్పించారు.బుధవారం మండలంలోని కారుమూరు గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ రైతులు ఫసల్ భీమా యోజన ప్రీమియంను సకాలంలో చెల్లించి రైతు సేవా కేంద్రాల్లో తగు రసీదు పొందాలని ఆయన కోరారు.అదేవిధంగా రైతు సేవా కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యానికి 24 గంటల్లో రైతు ఖాతాలలో నగదు జమవుతుందన్నారు.ఏడిఏ అత్తర్ సాహెబ్ విచ్చేసిన రైతులకు మొక్కజొన్న,జొన్న పంటలకు సంబంధించి రైతులకు తగు ఇప్పటికే సస్యరక్షణ గూర్చి వివరించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి విజయ్ బాబు,గ్రామ అగ్రికల్చర్ అసిస్టెంట్లు,సుష్మ అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## రేపటి నుండి రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర - కొరిశపాడు : మండలంలోని ప్రతి గ్రామంలో ఈనెల 6వ తేదీ నుండి డిసెంబర్ 8వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు ఆయా గ్రామాల సచివాలయాల్లో అధికారులు నిర్వహిస్తారని కొరిశపాడు మండల తహసిల్దార్ జివి సుబ్బారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని రెవెన్యూ సమస్యలు రేషన్ కార్డు నుండి పొలం పాస్ పుస్తకాలు వరకు ఎలాంటి సమస్య ఉన్న ఈ సదస్సులలో అధికారుల దృష్టికి వినతి పత్రాలు ద్వారా తెలియజేసుకోవాలని ప్రజలను కోరారు.ఈసదస్సులో వచ్చిన అర్జీలను సమస్యలను సత్వరం పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

## కూటమి ప్రభుత్వంలోనే రాష్ట్ర అభివృద్ధి

**ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు**

విశాలాంధ్ర-కొల్లూరు : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరమే రాష్ట్రం సంక్షేమం, అభివృద్ధి దిశగా ముందుకు వెళుతుందని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అన్నారు. బుధవారం మండల కేంద్రం కొల్లూరులోని ఎంప్లాయిస్ రిక్రియేషన్ క్లబ్లో నిర్వహించిన టీడీపీ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, వైఎస్సార్సీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని దోచుకొని అభివృద్ధి చేపట్టకుండా వెనకబడేలా వ్యవహరించిందని విమర్శించారు. సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా దూసుకువెళుతుందని కొనియాడారు. ప్రభుత్వం భవిష్యత్తులో చేపట్టనున్న నీటి సంఘాల ఎన్నికలు, సొసైటీల ఎన్నికలలో ఏకగ్రీవం అయ్యే విధంగా పార్టీ శ్రేణులు చర్చించుకొని ఏకాభిప్రాయానికి రావాలని సూచించారు. సమావేశంలో టీడీపీ మండల అధ్యక్షుడు మైనేని మురళీకృష్ణ, మాజీ ఎంపీపీ కనగాల మధుసూదన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కులపై అవగాహన

విశాలాంధ్ర - రేపల్లె : జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ వారి ఆధ్వర్యంలో వంద రోజుల అవగాహన కార్యక్రమంలో భాగంగా బుధవారం రేపల్లె మండలం పేటేరు జెడ్పీ హైస్కూల్లో బాలల హక్కులపై అవగాహనా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి బాలల హక్కుల గురించి 1098 చైల్డ్ హెల్ప్ లైన్ బాల్య వివాహాలు నిర్మూలన గురించి,గుడ్ టచ్ బ్యాడ్ టచ్పై అవగాహన కల్పించటం జరిగింది. బాల్య వివాహాల నిర్మూలన కోసం ప్రతిజ్ఞ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి డి.కృష్ణ,ఎం. సుచిత్ర, సీడీపీఓ సూపర్వైజర్లు నాంచారమ్మ, వెంకటరత్నమ్మ,హై స్కూల్ ఇంచార్జ్ హెచ్ఎం ఎం.పద్మావతి,అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ చెంగయ్యపై దాడి దుర్మార్గపు చర్య

విశాలాంధ్ర - చీరాల : యూనివర్సిటీలు మేధావి వర్గానికి నిలయాలని అలాంటి చోట దళిత ప్రొఫెసర్ చెంగయ్యపై దాడి చెయ్యడం దుర్మార్గమని, దాడికి పాల్పడిన మతతత్వ శక్తులను తక్షణమే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని, బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి డొక్కా జగన్ మోహనరావు అన్నారు.బుధవారం చీరాల గడియారస్తంభం సెంటర్లో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో తిరుపతి శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఆచార్యులుగా విధుల్లో ఉన్న చెంగయ్యపై దాడికి పాల్పడిన ఆర్ఎస్ఎస్,భజరంగ్ దళ్ మూకలను అరెస్ట్ చేయాలని నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి డొక్కా జగన్ మోహనరావు మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో మనువాదులు,దళిత ప్రొఫెసర్ చెంగయ్యాని ఆయన ఛాంబర్లోకి అనుమతి లేకుండా, దౌర్జన్యంగా ప్రవేశించి,దుర్భాషలడుతూ,అవమాన కరరీతిలో, తిట్టి, చొక్కా పట్టుకుని లాగుతూ,బూతులు తిడుతూ,సుమారు 4 గంటల పాటు అవమానించారన్నారు.ఒక దళిత ప్రొఫెసర్కి ఇంత అవమానం జరుగుతూ ఉంటే యూనివర్సిటీలోనే వున్న వైస్ ఛాన్సలర్,రిజిస్ట్రార్లు కనీసం ఈ దాడిని ఖండించకపోవడం దుర్మార్గమని అదే అగ్రవర్ణ ప్రొఫెసర్ కి ఇలా జరిగితే అధికారులు ఇలాగే మౌనంగా ఉంటారా అని ప్రశ్నించారు.వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నా ఎస్సీలు,నా ఎస్టీలు అని చెప్తారు కదా దళిత ప్రొఫెసర్ పై భజరంగ్ దళ్ చేసిన దాడిని ఏవిధంగా చూస్తారని ప్రశ్నించారు.చీరాల బీఎస్పీ ఇన్ఛార్జి కాటి మార్క్ మాట్లాడుతూ మంగళవారం మధ్యాహ్నం తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఆచార్యులు చెంగయ్యపై దాడి చేసి తీవ్రంగా కొట్టడం జరిగిందని,దళిత ఆచార్యులుపై ఈ విధంగా దాడికి పాల్పడిన భజరంగ్ దళ్ వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కూటమి ప్రభుత్వంలో దళితులపై దాడులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఎస్పీ నాయకులు గొర్రెపాటి రవి కుమార్ మాట్లాడుతూ,దళితులకు కూటమి ప్రభుత్వంలో రక్షణ కరువయ్యిందని,దీనికి చంద్రబాబు నాయుడు బాధ్యత వహించాలన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు దుడ్డు భాస్కరరావు, బీఎస్పీ బాపట్ల జిల్లా అధ్యక్షులు కాగిత కోటేశ్వరరావు, చిట్టిమాల సంగీతరావు, పుల్లయ్య, రాజారావు, పృథ్వీరాజ్, చంటి ,మహేంద్ర, ఆదాం, క్రిస్టియన్ కోఆర్డినేషన్ ప్రతినిధులు నాతాను,పాల్, కుమా ర్,డేవిడ్, దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ జిలానీ పాల్గొన్నారు.

## ఈడీపీ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**సీపీఐ సీనియర్ నాయకులు మేడా వెంకట్రావు**

విశాలాంధ్ర - చీరాల రూరల్ : అసిస్ట్ సేవా సంస్థ రూడ్ సెట్ సహకారంతో అందించే ఈడీపీ శిక్షణ పొందడం ద్వారా ఆర్థిక స్వావలంబనను సాధించాలని సీపీఐ సీనియర్ నాయకులు మేడా వెంకట్రావు అన్నారు. ఈపురుపాలెం పంచాయితీ పరిధిలోని సిండికేట్ వీవర్స్ కాలనీలో శిక్షణా ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు సాగడానికి మహిళల పాత్ర ముఖ్యమయిందన్నారు.ప్రతి ఒక్కరూ శిక్షణ పొంది జీవితంలో వృత్తి పరంగా అన్వయించుకొని అభివృద్ధి సాధించాలన్నారు.కుటుంబ సభ్యులు చేసే పనులపై అవగాహన కలిగి ఉండి పిల్లలు సక్రమ మార్గంలో పెరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.అనంతరం తెదేపా మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం మాట్లాడుతూ అసిస్ట్ సంస్థ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.మహిళల బృందాలుగా ఏర్పడి ఆర్థిక అభివృద్ధి సాధించాలన్నారు.ప్రభుత్వం నుండి అవసరమైన సాయాన్ని ఎమ్మెల్యే మాలకొండయ్య సహకారంతో ఇప్పించే దిశగా కృషి చేస్తామన్నారు. డిప్యూటీ డైరెక్టర్ ఎంవి రామారావు అసిస్ట్ సంస్థ చేస్తున్న సేవలను వివరించారు. గ్రామాన్ని దత్తత తీసుకుని అభివృద్ధి పథంలో ముందుకు సాగడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామస్తులతో ఏర్పాటు చేసిన శ్రీసిద్ధి వినాయక గ్రామాభివృద్ధి సంఘం ద్వారా ఆర్థిక భరోసా కల్పించడానికి చర్యలు చేపడతామన్నారు. రాధాదేవి, హేమలత,నరసింహారావు,సుధీర్,రంగారావు,సాంబశివ రావు, మహిళలు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - చీరాల : క్రీడాకారులు జూనియర్ అథ్లెటిక్స్ పోటీలలో సత్తా చాటి చీరాలకు మంచి పేరు తీసుకు రావాలని వాకర్స్ అసోసియేషన్ సభ్యులు అన్నారు. బుధవారం చీరాల ఎన్ఆర్ పిఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వాకర్స్ సభ్యులు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో 39వ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలు ఒడిస్సాలోని భువనేశ్వర్, కళింగ స్టేడియంలో డిసెంబర్ 7నుండి 11వరకు జరుగనున్న పోటీలకు ఎంపికైన వై.యశ్వంత్ రాజ్,పి.మహాలక్ష్మిలు అక్కడ కూడా సత్తా చాటి చీరాలకు పేరు ప్రఖ్యాతలు తేవాలన్నారు. క్రీడాకారులకు తమ వంతు సహకారం అందిస్తున్నామని పోటీలలో పాల్గొనే విద్యార్థులకు ఖర్చులకు,షూష్ కొనుగోలు నిమిత్తం వాకర్స్ అసోసియేషన్ సభ్యుల ఆర్థిక సహకారంతో రూ.12,600లు కోచ్ పులుగు ధనుంజయ శ్రీనివాసరెడ్డి సమక్షంలో అందజేసామన్నారు. ఈ కార్యక్రమంలో పోలుదాసు రామకృష్ణ,చారగుళ్ళ గురుప్రసాద్,గొడవర్తి సుధాకరరావు,వలివేటి మురళీకృష్ణ, తిరుపతిరావు, వీరాంజనేయులు, నారాయణమూర్తి, పూర్ణచంద్రరావు, రాముడు,సుబ్బారావు,నారాయణ, రమేష్,భాస్కరరావు,చెంగలరాయుడు,శ్రీనివాసరావు,వాకింగ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పంట నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర - మార్టూరు : ప్రస్తుతం రబీ సీజన్లో సాగు చేస్తున్న పంటల నమోదు కార్యక్రమం గ్రామాలలో జరుగుతుందని వరి,మొక్కజొన్న, శనగ,పొగాకు పంటలు సాగు చేస్తున్న రైతులు రైతు సేవా కేంద్రాల సిబ్బందిని కలిసి నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వి. కిరణ్ కుమార్ తెలిపారు.పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండలంలోని బొల్లాపల్లి గ్రామంలో రైతులతో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాటాడుతూ రబీ పైర్లకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద ఇన్సూరెన్స్ నమోదు చేసుకోవడానికి డిసెంబరు 15 ఆఖరి తేదీ అని రైతులు పంటలు బీమా త్వరగా నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు.కార్యక్రమంలో రైతు సేవ కేంద్ర సిబ్బంది చైతన్య, రైతులు పాల్గొన్నారు.

## తిరునాళ్లలో ఎమ్మెల్యే వేగేశన ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - బాపట్ల : మాచర్ల నియోజకవర్గం కారంపూడి పల్నాటివీరుల తిరునాళ్ళ ఐదవ రోజు సందర్భంగా బుధవారం విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ , మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలగంటి బ్రహ్మానంద రెడ్డి తో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ పాల్గొన్నారు. కల్లిపాడులో జరిగిన కార్యక్రమంలో పాల్గొని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే వేగేశనను దృశాలువాలతో మొమెంటోతో సత్కరించారు.